



ఖానాపురం: పెద్ది గెలుపు కోరుతూ ఆలయంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నేతలు, నర్సంపేటలోని రెండో వార్డులో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్, కార్యకర్తలు, చెన్నారావుపేట: చెరువుకొమ్ముతండా యువకులతో కంది కృష్ణచైతన్య

# పెద్దిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలి

- కనీవినీఎరుగని రీతిలో డివిజన్‌లో అభివృద్ధి
- బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే మరింత ప్రగతి
- కౌన్సిలర్లు జుర్రురాజు, దేవోజు తిరుమల



నల్లబెల్లి: రుద్రగూడెంలో యూత్ కమిటీ సభ్యులతో మాట్లాడుతున్న రాజ్‌కుమార్

నర్సంపేట, అక్టోబర్ 27: పెద్ది సుదర్శన్‌రెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని నర్సంపేట రెండో వార్డు కౌన్సిలర్ జుర్రు రాజు, ఒకటో వార్డు కౌన్సిలర్ దేవోజు తిరుమల పిలుపునిచ్చారు. కారుగుర్తుకు ఓటు వేయాలని కోరుతూ శుక్రవారం వారు ఆయా వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పాలకుల హయాంలో కనీస సౌకర్యాలకు నోచుకోని నర్సంపేట డివిజన్.. పెద్ది ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత గ్రామాల రూపురేఖలు మారిపోయినట్లు తెలిపారు. పట్టణం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. నర్సంపేటలో జిల్లాస్థాయి దవాఖాన, తెలంగాణ డయాగ్నొస్టిక్ సెంటర్ ఏర్పాటుతో వైద్య సౌకర్యాలు మెరుగుపడినట్లు వెల్లడించారు. వైద్య కళాశాల మంజూరుతో పేద విద్యార్థులు సైతం వైద్య విద్యను అభ్యసించే అవకాశం ఏర్పడిందన్నారు. నర్సంపేటలో డివైడర్లు, సెంట్రల్ లైటింగ్, సీసీరోడ్లు, తారురోడ్లు, ఫుట్‌పాత్‌లు, ఆడిటోరియం, కుల సంఘాలకు కమ్యూనిటీ హాల్స్ నిర్మించినట్లు వివరించారు. హాస్టళ్లు, గురుకులాల ఏర్పాటుతో పేద విద్యార్థులకు విద్యను అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత పెద్దికే దక్కిందన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి గోనె యువరాజు, సతీశ్, మధు, నగేశ్, వినయ్, కుమార్, విజయ్, హేమంత్ పాల్గొన్నారు.

### పెద్ది గెలుపే లక్ష్యంగా పని చేయాలి

నర్సంపేటరూరల్: పెద్ది గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని రైతుబంధు సమితి మండల కన్వీనర్ మోతె జైపాల్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ అన్నారు. ఇటుకాలపల్లి, నర్సింగాపురంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ గ్రామ కమిటీల సమావేశాల్లో వారు మాట్లాడారు. బీఆర్ఎస్ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు సమష్టిగా ముందుకు సాగాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు భూక్యా వీరన్న, క్లస్టర్ ఇన్‌చార్జిలు మోతె పద్మనాభరెడ్డి, కట్ల సుదర్శన్‌రెడ్డి, కడారి కుమారస్వామి, మచ్చిక నర్సయ్యగౌడ్, మాజీ సర్పంచ్ సున్నం కొమ్మాలు, నాయకులు నరేందర్, రమేశ్, రాజు పాల్గొన్నారు. అదేవిధంగా పర్శనాయక్‌తండాలో జరిగిన సమావేశంలో క్లస్టర్ ఇన్‌చార్జి అజ్మీరా మేగ్యానాయక్, సర్పంచ్ బానోత్ గాంధీ, కొర్ర రాంలాల్ మాట్లాడారు. నాయకులు ఈర్య, దేవ్లా, రమేశ్, రవి, తిరుపతి, సురేశ్ పాల్గొన్నారు.

### సుదర్శన్‌రెడ్డి గెలిస్తేనే మరింత అభివృద్ధి

ఖానాపురం/చెన్నారావుపేట: నర్సంపేట ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డిని మరోసారి గెలిస్తేనే మరింత అభివృద్ధి జరుగుతుందని ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామీనాయక్, ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. పెద్ది గెలుపు కోరుతూ అశోక్‌నగర్‌లోని కోదండరామాలయం, వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కారుగుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, సర్పంచ్ గొర్రె కవితా రవి, పార్టీ గ్రామ అధ్యక్షుడు యాదగిరిరావు, రామసహాయం ఉపేందర్‌రెడ్డి, బండి వెంకన్న, బాబురావు, రవి, శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, రాంబాబు, రాజు పాల్గొన్నారు. అలాగే, చెన్నారావుపేట మండలం చెరువుకొమ్ము తండాలో యువకులతో బీఆర్ఎస్ యూత్ మండల కన్వీనర్ కంది కృష్ణచైతన్యరెడ్డి సమావేశమయ్యారు. పెద్దిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు యువకులు కృషి చేయాలని కోరారు. అలాగే, లింగగిరిలో ఎస్సీ కార్యకర్తలతో జరిగిన సమావేశంలో పార్టీ ఎస్సీసెల్ నియోజకవర్గ కన్వీనర్ కళ్లెపెల్లి సురేశ్ పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ దళితుల పక్షపాతి అని, ఎస్సీలు అభివృద్ధి చెందాలంటే మరోసారి కారుగుర్తుకు ఓటు వేసి పెద్దిని గెలిపించాలని కోరారు. సమావేశంలో నాయకులు బోడ బద్దూనాయక్, ఎంపీటీసీ ధరావత్ శ్రీను, గ్రామ అధ్యక్షుడు దంజ్యా, పార్టీ లింగగిరి గ్రామ అధ్యక్షుడు మాదారపు శ్రీనివాస్, ఎస్సీసెల్ డివిజన్ నాయకులు కోట డేవిడ్, టేకుల స్వామి, సురేశ్, సర్పంచ్ భాస్కర్, యాకయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### మెజార్టీ సాధనే యూత్ కమిటీ ధ్యేయం

నల్లబెల్లి: అసెంబ్లీ ఎన్నికల్లో పెద్ది సుదర్శన్‌రెడ్డికి ఊహించని మెజార్టీ అందించడమే యూత్ కమిటీల లక్ష్యమని యూత్ కమిటీ నియోజకవర్గ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్ అన్నారు. రుద్రగూడెంలో యూత్ కమిటీ మండల అధ్యక్షుడు డ్యాగల రాజేశ్ అధ్యక్షతన జరిగిన యువజన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రచార అస్త్రాలుగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. అంతేకాకుండా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి ఆధ్వర్యంలో రంగాపురం, ధర్మారావుపల్లెలో బీఆర్ఎస్ క్లస్టర్ సమావేశాలు నిర్వహించారు. పెద్ది గెలుపు కోసం ప్రతి కార్యకర్త సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎన్నికల ఇన్‌చార్జి, ప్యాక్స్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్ రావు, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు రాజేశ్వర్ రావు, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, క్లస్టర్ ఇన్‌చార్జీలు గందె శ్రీనివాస్‌గుప్తా, ప్రతాప్‌సింగ్, ప్రభాకర్‌రావు, ఇంగ్లి శివాజీ, యూత్ మండల కార్యదర్శి అఖిల్, నాయకులు యుగేంధర్, వినోద్, వక్కల అయ్యప్ప, శ్రీకాంత్, కుమార్, రాకేశ్, మనోజ్‌స్వామి పాల్గొన్నారు.



ఖానాపురం: రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# 'కాంగ్రెస్ పార్టీ డిపాజిట్ గల్లంతు చేయాలి'

ఖానాపురం/దుగ్గొండి, అక్టోబర్ 27: రైతుబంధు పథకం జోలికొస్తే కాంగ్రెస్ పార్టీ డిపాజిట్ గల్లంతు చేయాలని ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామీనాయక్, ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు పిలుపునిచ్చారు. రైతుబంధు సాయాన్ని నిలిపివేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడాన్ని నిరసిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను శుక్రవారం మంగళవారిపేటలో దహనం చేశారు. అనంతరం గ్రామస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ప్రజలంతా బీఆర్ఎస్ అభ్యర్థి పెద్దిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ రమేశ్ పాల్గొన్నారు. అలాగే, దుగ్గొండిలో బీఆర్ఎస్ ఎస్సీసెల్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు మంద శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ఆపాలని కుట్ర చేస్తున్నదని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎస్సీసెల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోర్కటి రాజ్‌కుమార్, దళిత సంఘాల నాయకులు మంద అనిల్, జన్ను ప్రవీణ్, తలారి గణేశ్, అంకిళ్ల రవి, బొటికె సుధాకర్, పర్లపల్లి బాబు, పులి భిక్షపతి, పులి రాజు, శోభన్‌బాబు, కోటి, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.



దుగ్గొండి: రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కమిటీ సభ్యులు

# కలను సాకారం చేసిన పెద్దికే మద్దతు

### స్పష్టం చేసిన మూడుచెక్కలపల్లె వాసులు

నల్లబెల్లి, అక్టోబర్ 27: తమ దశాబ్దాల కలను సాకారం చేసిన నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి అండగా ఉండి, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధిక మెజార్టీతో గెలిపించుకుంటామని మూడుచెక్కలపల్లెకు చెందిన యువత స్పష్టం చేసింది. గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 20 కుటుంబాలు యువ నాయకులు లకావత్ సూర్య, ఆంగోత్ వెంకన్న ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరాయి. ఈ సందర్భంగా మండలకేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ మాజీ మండల కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్‌గౌడ్ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ అప్పటి ఎమ్మెల్యేలు దొంతి మాధవరెడ్డి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి కుమ్మక్కై రంగాయచెరువు ప్రాజెక్టు నిర్మాణం పేరుతో మూడుచెక్కలపల్లెతోపాటు మరో ఏడు గ్రామాలను ముంపునకు గురిచేసేందుకు కుట్ర చేశారని ఆరోపించారు. అనంతరం ఎమ్మెల్యేగా గెలిచిన పెద్ది పోడు రైతుల బాధలను గుర్తించి సీఎం కేసీఆర్ సహకారంతో చెరువు ముంపును నివారించి రబ్బరింగ్ సిస్టమ్ ద్వారా ప్రాజెక్ట్‌ను నిర్మించారన్నారు. రంగాయచెరువులోకి గోదావరి జలాలను తీసుకురావడంతో రెండు పంటలు పండిస్తున్నట్లు చెప్పారు. పెద్దిని గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. సమావేశంలో క్లస్టర్ ఇన్‌చార్జి విడియాల ప్రభాకర్‌రావు, సర్పంచ్ బానోత్ పూల్ సింగ్, ఎంపీటీసీ దేవూనాయక్ పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో గుగులోత్ బాలాజీ, నవీన్, బానోత్ కిషన్, సపావత్ రాంచరణ్, భూక్యా మున్నా, భూక్యా అన్నవరం, పవన్, మూడు వెంకటేశ్, నునావత్ రాజేశ్, తేజావత్ యాకూబ్, సపావత్ నవీన్, గుగులోత్ యాకూ, భూక్యా తరుణ్, జంపన్న ఉన్నారు.



నల్లబెల్లి: కాంగ్రెస్ కార్యకర్తలను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ప్రవీణ్‌గౌడ్



నెక్కొండ: బీఆర్ఎస్‌లో చేరిన వారితో పార్టీ శ్రేణులు

### మూడుతండాలో కాంగ్రెస్ ఖాళీ!

నెక్కొండ: సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ సర్కారు వల్లే తండాలకు మహర్దశ పట్టిందని ఎంపీపీ జాటోత్ రమేశ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి కొమ్ము రమేశ్‌యాదవ్, జడ్పీటీసీ లావుడ్యా సరోజా హరికిషన్ అన్నారు. మూడుతండా జీపీ పరిధిలోని లడాయిగడ్డతండా, బాడువతండా నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన 25 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరాయి. సీఎం కేసీఆర్ తండాలను పంచాయతీలుగా మార్చడంతో గ్రామాల రూపురేఖలు మారిపోయాయని వారు అన్నారు. పెద్దిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కుమారస్వామి, సోషల్ మీడియా ఇన్‌చార్జి రాజు, నాయకులు సుధీర్‌రెడ్డి, వార్డు సభ్యులు రాజు, బాలు, చిన్న, మహేందర్, లావుడ్యా నరేశ్, బీ వీరస్వామి పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలిగా శ్రీదేవి



నల్లబెల్లి, అక్టోబర్ 27: బీఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలిగా నాగరాజుపల్లె సర్పంచ్ గోనె శ్రీదేవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి శుక్రవారం తెలిపారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆమెను నియమించినట్లు పేర్కొన్నారు. తనపై నమ్మకంతో పదవి ఇచ్చిన ఎమ్మెల్యే పెద్దితోపాటు మండల నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

### నేడు ఉచిత నేత్ర వైద్య శిబిరం

నెక్కొండ, అక్టోబర్ 27: మండలకేంద్రంలోని రోహిణి దవాఖానలో శనివారం శరత్ మాక్స్‌విజన్ సూపర్‌స్పెషాలిటీ సహకారంతో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు డాక్టర్ రమణారెడ్డి తెలిపారు. నేడు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల నేత్ర వైద్య పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు.